వేలికింద వున్న ఆడదాన్ని అనుభవించవచ్చు. కానీ, ఆ ఆడది తన ఆస్తికి వారసుడయిన మగ పిల్లవాణ్ని కనకూడదు. ఈ భూస్వామ్య తత్త్వపు 'ఊబి'లో దిగబడిన కొన్ని జీవితాల్ని యిందులో చూస్తాము.

# ఊబి

## నందిని సిధారెడ్డి



చిల్కి ఏడుపుగడ్డ కట్టుకుపోయింది—

"ఒంటరిగా మిగిలిపోయింది తను—

తన తల్లి తనకు జరిగిన అన్యాయానికి కళ్ళెండిపోయేదాకా ఏడ్చింది. మనసులో బాధ గూడుకట్టుకుని మంచం పట్టింది.

తన భవిష్యత్తుమీద బెంగ పెట్టుకుని రోగం తెచ్చుకుంది. అప్పుడప్పుడు బాధను కక్కబోతూ నెత్తురు కక్కింది. అయినా — మందుల్లేవు. మాకుల్లేవు. [రామిలో సత్తువ పోయిందనీ, రోగం రావడంతోటి ఇంక తనకెంతమాత్రం పనికి రాదని పటేల్ యెంకట్రెడ్డి రామిని అగాధంలో వదిలేశాడనీ డబ్బులు సర్దడం పొత్తిగా మానేశాడనీ "రామి" తెలుసుకుంది కానీ—చిల్కికేం తెలుసు??]

కొన్నాళ్ళు దిగులుతోనే రామి మట్టిలో కలిసిపోయింది. నేల మీద తొణికిన పాల చుక్కలా చిల్కి ఒక్కత్తే మిగిలిపోయింది - ఏడుపు గడ్డకట్టకేం జేస్తుంది మరి?

చిల్కికి బతుకెలా సాగాలో తోచలేదు. మాదిగ "లచ్చి" చచ్చిపోయినట్టు బావిలో దూకి చచ్చిపోదామనుకుంది.

కానీ - లోపల పెరుగుతున్న బిడ్డ..??

పెత్తనమంతా కొడుకు నెత్తిన పెట్టి యెంకట్రెడ్డి విశ్రాంతి తీసుకోవటంలో మునిగిపోయాడు. పులి తర్వాత అధికారాని కొచ్చినపులిలా అంజిరెడ్డిమీసాలుదువ్వాడు.

భార్య వినోదలో అంజిరెడ్డికి కోరుకున్నంత తృప్తి దొరకలేదు. పడక్కుర్చీలో కూర్చుండి చాలా ఆలోచించాడు (మీసాల్ని వేళ్ళతో రుద్దుతూ.)

ఆలోచనలను పక్కకునెట్టి గుడిసెలోంచి లేచాడు. నల్లకలర్ బాటా చెప్పులు తొడుక్కుని రెండడుగులు పొలంవైపు నడిచాడు

తన కళ్ళు పచ్చగా మెరిసి రెప్పలు టపటపా కొట్టుకున్నాయి. ఎదురుగా పచ్చని పొలం!

పొలం గట్టు మీద అంతకంటే పచ్చని గడ్డి!

గడ్డి మధ్యలో అంతకంటే మరీ పచ్చని చీర!!

చిల్కి —

చిల్కి గడ్డి కోస్తుంది.

ఒక పిడికిట్లో గడ్డి, మరో పిడికిట్లో కొడవలి అటూ, ఇటూ కదులుతున్నాయి.

తొడల మీదుగా చీరను బిగుతుగా లాగి గోచి పెట్టి కొంగు నడుముకు చుట్టింది.

అంతదాకా తదేకంగా చూసి చూసి లేచొచ్చిన సెక్స్ పుస్తకం మీది బొమ్మ తొడల్లాగే కనిపించాయి- చిల్కి....!

చిల్కిది పసుపు పచ్చని ఛాయే అయినా ఒంటిమీది బట్టలు అట్టమీది బొమ్మలా ఆకుపచ్చగా ఉన్నాయి.

సాయంత్రం సూర్యుని కిరణాలు పడి పాత రవికె చిరుగుల్లోంచి పసుపుదనం అందంగా మెరుస్తోంది.

తన కళ్ళు మత్తుగా చూసినాయి. పెదాలు వణుకుతూ ఏదో అన్నాయి. చిల్కి తలెత్తి చూసింది.

చూడటానికి పల్లెటూరి పిల్లలావున్న అందమైన మొహం చిల్కిది! చిల్కి గొల్ల రాము బిడ్డ. అంటే....చిల్కి గొల్లదా?

అయితే మాత్రం కులానికీ, దేనికీ

సంప్రదాయ మాధురి

## మందార మకరందాలు

శ్లో॥ ఉత్తమం ప్రణిపాతేనా। శూరంభేదేన యోజయేత్।
నీచమల్ప ప్రదానేన। సమశక్తిం పరాక్రమైః॥

ఉత్తమవ్యక్తిని ప్రణామం ద్వారా అనుకూలుని జేసుకోవాలి. శూరుని భేద నీతి ద్వారా లొంగదీయాలి. నీచుని అల్పవస్తు బహూకరణం ద్వారాను, మనతో సమాన శక్తి కలవారిని పరాక్రమంతోను స్వాధీనపరచుకోవాలని నీతి.

కంఠస్థం చేయాలి

సంబంధమేం....?....నో! కాకుంటే— మొన్నటిదాకా తను ఇంట్లో గొల్లరామి, తన తండ్రి కలుసుకుని తనకి పదిపైస లిచ్చి బయట ఆడుకోవెళ్ళమని పంపి ఎన్ని సార్లు తలుపులేసుకోలేదూ .... అమ్మ చూసినా ఏమనేది కాదూ....

"శిన్న పటేల్కు నాతోన్పని పడ్డదా?" చిల్కి విస్తుపోయిన మొఖంతో అంది.

"ఇగ, రా-చిన్నపని!" అంటూ గుడిసె వైపు నడిచాడు.

చిల్కి తన వెనకే నడిచింది.

కాసేపట్లో గుడిసె దగ్గరైంది.

"చిల్కి జర నువ్వో సాయం జెయ్యాలె" తను నులక మంచంలో కూర్చు న్నాడు.

"ఏంది పటేలా? తమరడ్గినంక నేజెయ్యనంటనా? గాయింతిది లేదను కున్నారా?" అంది. గోచీ చెక్కిన చీర చెంగులు కిందికి విడిచింది. కొంగుతో ఒళ్ళంతా దులుపుకుంది.

"చేస్తవుకదా?" అంటూ చిల్కి కళ్ళ ల్లోకి అలాగే క్షణం చూశాడు. చిల్కి తలొంచుకోలేదు కానీ - కొంగు కప్పుకుని "చేస్త" అంది,


తను లేచొచ్చి చిల్కి భుజంమీద చెయి వేసి దగ్గరికి తీస్కున్నాడు.

చిల్కి అటు పక్కగా కదిలింది.

"ఏం నేనంటే ఇష్టం లేదా" అడిగాడు తను.

"అయ్యో మీరేమో పటేండ్లు. మేమెమో మీ కాళ్ళకాడి పాలేరోళ్ళం. శాన పెద్ద కులం మీది. మనం కలిత్తె తప్పయిద్ది గాదు...." చాలా అమాయకంగా ఉంది చిల్కి ముఖం.

"ఏం తప్పు? మా బాపు, మీ అవ్వ కలుసుకుంటలేరా చెప్పు?"




"కావొచ్చు గానీ...."

"ఇగో చిల్కి, కనీ గినీ అన్కుంట పైమంత ఇజ్జెయ్యకు. నామీద నీకు ఏమంత ఇష్టమున్నా గిట్ల....నా దగ్గరికి....దా...., ఇగో ఈ పది రుపాయల్గాడ దీస్కో.

ఇంకశాని త ముందట....ఊఁ...."

చిల్కి మొఖంమీద ఏదో ఆలస్యం కనిపించింది తనకి.

ఆలస్యం భరించనీలేదు కోర్కె.

చిల్కి చుట్టూ చేతులు నడిచాయి.

చిల్కి, కొత్తగా ఏదో అర్థంకాని మత్తు లోనో, సంతోషంలోనో పడ్డట్టే పడి ఏడ్చి నట్టు మొహం పెట్టేసింది.

తనలా మత్తుగా మూల్గింది మంచం!

* * *

అంజిరెడ్డి, ఆలోచన్ల మధ్య "చిల్కి" అదేపనిగా జ్ఞప్తికొస్తోంది. చిల్కి మిద్దె కొచ్చాడు మెల్లగా - పాలకోసం వచ్చిన పిల్లిలా అంజిరెడ్డి చిల్కికి అంజిరెడ్డిని చూడగానే "మోరీ"ని చూసినట్లసహ్యా మేసింది. తిడదామనుకుంది. నోరు విప్పింది భయంకరంగా. ధైర్యంరాలేదు తిట్టటాన్కి! తను బరువు మనిషినని చెప్పింది.

అయినా—రెడ్డి మరిగిపోతున్న కోరి కల్ని చల్లార్చుకోలేక చిల్కి మాట విన్లేదు.

అంతే—గర్భం పోయిందా పాపానికి. మంగలి సానికి విషయం చెప్పి పైస లిచ్చేడు అంజిరెడ్డి.

"చిల్కి" మంగలి సాని తెచ్చిన పసరు తాగక తప్పలేదు. ఇలాగే.. ఇలాగే..తన జీవితంలో అన్నీ మంది ప్రకారమే జరుగుతున్నాయి. తనకేదీ తప్పలేదు జీవి తంలో —

"తోడు లేకుండా అక్కడ గడ్డి కోయ డాన్కి చాలా భయ మేసింది కానీ తప్పు తేనా?

తను పటేలు బర్రెకే గడ్డి కోస్తుంది.

చిన్న పటేలు వచ్చాడు. "పసుంది ...మ్మంటే" వెళ్ళింది.

చిన్న పటేలు లేచొచ్చి తన భుజంమీద ...యివేసి దగ్గరికి తీస్కున్నాడు. తనకి- ...జానికి పటేలు తననలా పట్టుకోటం ...ప్పగానే అనిపించింది. మనసుకి ...త్రం పటేలు మీద ఎక్కడలేని ...హ్యమేసింది. అందుకే తన అయిష్టత ...పేందుకే అటు ప్రక్కకు జరిగింది.

...నీ....కానీ....ఖచ్చితంగా....

పది రూపాయలుచూసేసరికి ఆలోచన్లకి ...గక తప్పలేదు.

"పటేలు జెప్పినట్టు జేత్తె పద్రూపా ...ట. పద్రోజులు కూల్జేసినా పది రూపా

లియ్య రెవ్వరు. అసొంటిది జరసేపట్ల అవును అవ్వ తిడ్తదా తిడ్తె నువ్వెందుకు జేత్తన్నవని అడ్గుత ఏమంటది?"

"అమ్మో! పద్రూపాలు ఇయ్యాటితోని తను మాంఛి వొంకాయరంగు రైకపట్టిచ్చు కోవొచ్చు. శాత్రోజుల్నుంచి మోజువడే కొత్తకడబ్బి. సున్నేరుగిట్ల కొనుక్కో-వొచ్చు. షావుకారోల పిల్లకంటె 'శానీ'గ మెరసిపోవొచ్చు."

తన చుట్టూ ఆలోచన్లు అల్లుకున్నాయి.

ఆలోచన్లతోపాటే చిన్న పటేలు చేతులు కూడా తనని అల్లుకున్నాయి.

తను నోరు కట్టేసుకోక తప్పలేదు.

తనలాగే బాధపడుతున్నట్లు మంచం గొణిగింది.

అంతేకాని.... ఏది తప్పిందీ??

అంజిరెడ్డి చిలికి ఇంటికిరావడం, డబ్బులు అవీ సర్దడం మూలాన చిల్కకి చనిపోదామన్న ఆలోచనమళ్ళారాలేదు.

'యెంకట్రెడ్డి, రామి' ల సంబంధం లాగానే ఇదీ తయారైందనీ చెప్పుకుందా ఊరు.

'అట్లనే తన నొస్ట రాసుందేమో? తల్లి గట్లనే బత్కింది- తను గట్లనే బత్కక తప్పదేమో?' అనుకుని కన్నీళ్ళు తుడుచు కుంది చిల్క.

ఓ రోజు-

అంజిరెడ్డి భార్య వినోదకినెలతప్పింది.

ఆనందంతో అంజిరెడ్డి తన పాలేర్లంద రికి కల్లు చెప్పాడు. వాళ్ళు పటేల్‌ని పొగుడుతూ తాగేశారు.

జనం "చిల్క, చిన్న పటేల్" ఇద్దరి మధ్య సంబంధాన్ని వారసత్వంలాగా అస హ్యంగా చెప్పుకుంటూనే వున్నారు.

కాలం కదిలిపోతూనే వుంది.

అంజిరెడ్డి చిల్క ఇంటికి వెళ్తూనే ఉన్నాడు. పైగా భార్యకి నెల తప్పటంతో తాగటం, చిల్క దగ్గరి కెళ్ళటం ఎక్కువై పోయింది.

నెల తిరిగిందో లేదో చిల్క కూడా నెల తప్పిందని చెప్పింది. రెడ్డికి ఆనందం కలుగలేదు. ఆలోచన్లు మొదలైనాయి.

"ఇప్పుడెలా?... ఎలా??..ఎలా..??"

"ఆడది - సిగిరెట్! కులం - సిగిరెట్ తయారైన కంపెనీపేరు, అయితే - మనకు సిగిరెట్ తాగాలనిపించినపుడు జేబులో డబ్బుల్ని బట్టి, లభించే సిగిరెట్లనిబట్టి ఏదో ఓ కంపెనీ సిగిరెట్ తాగుతాం - అలాగే, ఆడదీనూ" అని చెప్పేడే ఆ రాజు గాడూ-

చిల్క గర్భవతి — ఇప్పుడెలా??

అనవసరంగా మెడకు తగిలించు కున్నాడు.


# భారత్ ఎంటర్‌ప్రైజెస్ (రిజిష్టర్డు)

## ఫైనాన్స్ & సేవింగ్స్

మిహిజామ్-815354 (బీహార్)

'బీహార్ గ్రూపు' లో మీ పేరు నమోదు చేయించుకోండి. మీరు చేయవల సిందల్లా ప్రతి నెల రూ. 25/- చొ॥న 20 నెలలు మాత్రమే చెల్లించాలి. మీకు ఒక నెంబరుగల పాస్ బుక్ పంపబడును. ఆ పాస్‌బుక్ మీకు 60 నెలలు స్కీము చివరవరకు ఉండును.

### ప్రత్యేక ఆకర్షణలు :

1) ఋణ సౌకర్యం : 31-8-78 లోగా మెంబరు అయిన ప్రతి సభ్యునకు రు. 5,000/ (ఐదువేలు) వరకు కంపెనీ (రూల్సు ప్రకారం) ఋణం మంజూరు చేయును. సభ్యునిగా చేరిన వెంటనే ఋణం కొరకు అప్లికేషన్ పెట్టుకొనవచ్చును. లోను కొరకు పూర్తి వివరములు మెంబరు అయిన వారికే మాత్రమే తెలియజేయబడును. 2) మీరు చెల్లించు సొమ్మునకు పూర్తి సెంట్రల్ బ్యాంకు గ్యారంటీ గలదు. 3) మొత్తం బహుమతులు-రు. 38,40,000/-. మొత్తం సభ్యులు : 99,999. (ఇంకా ఎన్నో ప్రత్యేక ఆకర్షణలుగలవు)

నేడే మీ సభ్యత్వపు మొదటినెల సొమ్ము రు. 25/- సెంట్రల్ బ్యాంకు డ్రాఫ్టు/I.P.O./M.O. ద్వారా M/s Bharat Enterprises,(P.o)MIHIJAM-815354 (Bihar) నకు పంపండి.

మా ఏజంట్లు : 1) శ్రీమతి డి. సూర్యకుమారి, Q. No. L/11/1. కంటా బంజి.
2) శ్రీ బి. సుందరరావు, శేర్-ఎ-పంజాబ్-389 బి, లెమింగ్‌టన్ రోడ్డు, బొంబాయి-4.
3) శ్రీ పెనుగంటి శ్రీకాంత్, పెద్దకురపాడు (జిల్లా) గుంటూరు.






M/s. నీలగిరికాఫీవర్క్సు, రాజమండ్రి-1

బ్రాంచీలు:- విశాఖపట్నం, అమలాపురం.
డిపోలు:- కాకినాడ, విజయనగరం.

రాజమండ్రి ఫోన్ : 2454, 2887. విశాఖపట్నం ఫోన్ : 2076.

SUBHA

## శ్రవణ్ ట్రేడర్స్

పోటీ నెం. 1

No. 16-7-813/9/2, సహీఫా,
హైదరాబాద్-500 024

**(గెలవండి రు. 2,000/-లు)**

1 కూపన్ రు. 1/-; 10 కూపన్లు రు. 7/-
ముగింపు : 22-8-78 ఫలితం : 25-8-78

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| A | అ | ? | ? | ? | ? | × |
| B | ? | ? | మ | ? | ? | ? |
| C | ? | ? | ? | ? | ? | డు |

పై A. B. C వరుస గళ్ళలోని అసంపూర్తి "చిత్రాల" పేర్లు కరెక్టుగా తెల్లకాగితంపై వ్రాసి క్రాస్ చేయని I.P.O. ద్వారాగాని M.O. కట్టిన రసీదు కాని తప్పక జతపరచి ఫలితం మరియు పోటీ నెం. 2 కొరకు 0-40 పైసల స్టాంపులు పై అడ్రస్‌కు పంపండి. మేనేజ్‌మెంటు వారిదే తుదినిర్ణయం.



## ఫ్రెంచి

ఉచిత పోస్టలు ట్యూషన్ : 4 మాసముల సర్టిఫికెట్ కోర్సు. వివరములకు సొంత చిరునామా కలిగిన పోస్టలు కవరు పంపండి.

Principal
IMPERIAL INSTITUTES (PLF)
Doriwalan, Delhi-5.



ఉచితము! ఉచితము!

## తెల్ల మచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.

వివరాలు :

BHARAT
AYURVEDASHRAM (M)
Post Katri Sarai (Gaya)



## నెలకు రు. 1000/-లు సంపాదించండి

ఎలక్ట్రిక్ గైడ్ రు. 10/-; ఫొటోగ్రఫీ రు. 5/-; టైలరింగ్ & కటింగ్ గైడ్ రు. 6/-; 100 బొమ్మలతో వివాహ జీవితం రు. 6/-; 88 బొమ్మలతో మెడికల్ సెక్స్‌గైడ్ రు. 8/-డ్రాయింగ్ & పెయింటింగ్ రు. 8/-;350 ఎంబ్రాయిడరీడిజైన్స్ రు. 8/-; 300 కాటేజి ఇండస్ట్రీ గైడ్ రు. 12/- సబ్బు తయారీ రు. 5/- ప్రతి దానికి రు. 1.50 పోస్టేజి.

ILFA BOOK DEPOT (AJ)
25, Rafatrganj, Aligarh



## కాలిక్యులేటర్లు

ఎలక్ట్రానిక్ కాలిక్యులేటర్లు పాకెట్ సైజు, డెస్క్ సైజు ప్రింటర్ మోడల్స్‌లో రెడీ స్టాకు లభించును.

ఫోన్ : 74216

**సోనోవిజన్,**
ఏలూరు రోడ్డు, *విజయవాడ-2.*

SUVARNA



## స్వయం రక్షణ

50 గుళ్ళ ఆటోమాటిక్ పిస్టల్
(లైసెన్సు అవసరంలేదు)
అమెరికన్ మోడల్ కెప్టెన్ జూరో 555




దొంగలు, క్రూర మృగములు మొదలైన వాటినుండి మిమ్ములను రక్షించుకోండి. దృఢమైన మెటల్‌తో, నల్ల రంగులో తయారు చేయబడింది. పిక్నిక్, డ్రామా, ప్రయాణాలకు ఉపయోగపడుతుంది. మిరుమిట్లు గొలిపే మంట మరియు పెద్దధ్వనితో అది మిమ్ములను రక్షిస్తుంది. లెదర్ కేసు మరియు 100 గుళ్ళతో ధర రు. 60/- పోస్టేజి రు. 7/50 అదనపు ప్రతి 100 ప్రత్యేక గుళ్ళకు రు. 5/- పోస్టేజి ముందుగానే పంపండి.

SADHANA TRADERS (AJ)
Bara Bazar, Aligarh-25.


ఆనాడు - తను బాపుతో చెప్పి అనవసరంగా విడుపు రాయితం రాయించేడు. చిల్కి మీద మనసుని అణచి పెట్టుకోలేక పోయాడు.

చిల్కి కడుపులో బిడ్డా?

ఆ బిడ్డ.... ఆడబిడ్డే అయితే.... తను నిజంగా పాతేర్లకు మళ్ళా కళ్ళు జెప్తాడు. తప్పక తిరుపతి దారా వెళ్ళొస్తాడు.

ఒకవేళ....ఒకవేళ....మగబిడ్డేఅయి....

ఎలా? అప్పుడెలా?

అంజిరెడ్డి వేడెక్కిపోతున్నాడు.

తనని తనే ముట్టి చూసుకొన్నాడు. కొంచెం పులకరం తగిరింది చేతికి. తను ఏ మాత్రం తెలీకుండా మంగలిసానితో చిల్కిని పసరు తాగమని బలిమి చేయించాడు. చిల్కి ససేమిరా విన్లేదు. తాగలేదు.

అంజిరెడ్డి జ్వరం ఎండలోని ఇసుక వేడిలా రానురాను తీవ్రతరం కాసాగింది.

ఆరోజు—జ్వరం మబ్బు కప్పిన ఎండలో ఇసుకలా మామూలుగా ఉంది.

చిల్కి మిద్దెలో....

చిల్కిని పక్కన కూర్చోబెట్టుకుంటూ రెడ్డి అన్నాడు.

"ఒసే చిల్కి, నువ్వు ఆడపిల్లనే కనాలెడీ...." కఠినంగా వున్న రెడ్డి చేతుల్లోంచి చిల్కి దూరమవుతూ చిన్నగా అంది.

"గది మన సేతులున్నదా? ఒగల్ల మగపిల్లాడు పుడ్తె తప్పా?"

"తప్పే! మరి నీకు అడదే....ఆఁ అదంతేలే చిల్కి" పదేలు అలా ఎందు కంటున్నాడో చిల్కి కేమాత్రం అర్థం కాలేదు.

ఓ (అ) శుభవేళ - వినోద ఆడపిల్లని ప్రసవించింది.

వెంటనే, ఎండకు కప్పిన మబ్బు చెదరిపోయింది. ఇసుక వేడెక్కడం మొదలెట్టినట్టు అంజిరెడ్డి జ్వరమెక్కటం మొదలెట్టింది.

"తనకి.... తన వంశానికి మొదటి బిడ్డ.. ఆడపిల్లా....

ఇలా ఎప్పుడూ జరగలేదు..జరగలేదు. ఛ, తిరుపతిలో దేవుళ్ళేడు - అసలు దేవుళ్ళేడు.

ఇప్పుడెలా?

చిల్కికి —

అందునా.... గొల్లదానికి మగబిడ్డా?

మగ?....మగ??.... వీల్లే.... దాని కడుపులో ఉంది ఆడబిడ్డే.... ఆడబిడ్డే.... ఎలా కావాలి?

జేబులోంచి పైసాతీశాడు.

జ్వరంతోనే రాబోలు ఉడికిపోతున్నట్టున్నాడు. పిడికిలిలో పైసను పెట్టుకుని

ఊపాడు బాగా- బెంచీమీద పైసను చేత్తో మూసి, ఆడబిడ్డే అని తేల్చుకొని సంతృప్తి పడ్డాడు.

చిల్కి-కి నెలలు నిండుకున్నాయి. పొద్దు లిప్పుడు- "అప్పుడు తెల్సింది .... తనేం తప్పు చేసిందో .... చెయిదాటిపోయిందంతా...." తన తల్లి మిద్దెకు చేరి తల్లిని కౌగిలించుకుని తెగ ఏడ్చేసింది.

తెల్లారేసరికి-ఒంటినిండా నొప్పులు .... తల్లి తన దెబ్బలకు కాపడం పెడుతుంటే ఆ నొప్పుల మధ్య ఒడిలో తిరిగిపోతోంది. మూల్గింది ఏడుపులా - తల్లి ధైర్యంచెప్పి తన కన్నీళ్ళు తుడిచింది.

కాని....కాని—తనకి ఇప్పుడా ఒక్క-తోడు కూడా లేకపోయింది. ఛ....తను.... తను బతక్కా-...."

నొప్పుల్తో మెలికలు తిరిగిపోతున్న చిల్కి-, ఆత్రంగా జ్వరంతో పరిగెత్తుకొచ్చినట్లు దమ్ము తీస్తున్న అంజిరెడ్డి పచేలని చూసి కొంత సంతోషపడబోయింది.

"ఇంకా నయం! ఏం జరగలేదింతట్లకే శాన్నయం...." శాంతించాడు. పెరుగుతున్న జ్వరం ఆ తర్వాత హెచ్చకాలేదు గాని తగ్గలేదు.

అంజిరెడ్డి చెప్పాడు చిల్కి-తో :

"చిల్కి-, గుర్తుందా ఆడిపిల్ల నీ అసొంటిదే ఊ....ఉ(....ఉ...." దమ్ము తీస్తూ ఒక్కొ-క్క-టే పూవుల్తో కొట్టినట్టు కొట్టాడు రెడ్డి. చిలికి తన బాధల్లో అవేవీ పట్టించుకోలేదు. అట్లే మూలుగుతోంది.

రెడ్డి చిన్నబోయినట్లు తెల్ల మొహంతో జ్వరంలా మూల్గుతూ వెనుతిరిగిపోయాడు.

* * *

పన్నెండు గంటల మధ్య తెల్ల సూర్యుడు బాటసార్లని అదరగొడ్తున్నాడు

"అయితే—టీచర్, రామికీ యెంకి రెడ్డికీ సంబంధముండేదన్న మాట... అన్నాడు పేక ముక్క-ల్ని "సెవల్" చేస్తూ—పరుశయ్య మేష్టారు.

"ఆ(" అనేసి గోపాల్రావు సిగరెట్టు లాటి దేదీ వెలిగించుకోకుండా - కొంటిం పెన్ తీసుకుని పెదాల సందున పెట్టుకున్నాడు.

"అయితే..చిల్కి- అంజిరెడ్డికి.. చెల్లె అవుతుందిగా.."

"కాదు - కులం తక్కు-వ వాళ్ళ వరుస ల్లాంటివేనీ ఉండకూడదంటా యెంకి రెడ్డి.అలాగే - అంజిరెడ్డి...."

పరుశయ్య మౌనంగా వుండిపోయాడు ఏ ప్రశ్నా అడగలేదు మళ్ళా కానీ - గోపాల్రావు మాత్రం ఏదో చెబుతూ వున్నాడు.

ఒంటరిగా చిల్కి- నొప్పులు పడుతోంది. ఎవరూ తోడు లేనందుకు ఏడ్వలేక ఏవో కేకలేస్తోంది. చిల్కి- జీవితంలో అలా కేకలేయటం ఇది రెండోసారి.

అత్తవారింటికి కాపురానికి వెళ్ళింది తను.

తనకి ఆ మొగుడంటే అసహ్యమేసింది. నల్లగా, జిడ్డుగా వున్నాడు. అయినా—పడి వుండక తప్పలేదు.

వెళ్ళిన తెల్లార్నుంచే "చిల్కి-ముండా" అని పిలవటం మొదలెట్టాడు. అమ్మతో పాటు దొరకు "కూలి"కి పొమ్మని తిట్టాడు.


ఉచితం ఉచితం ఉచితం

## తెల్లమచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వానిరంగు మరియు ఎర్రమచ్చల రంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మమువలె నుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితముగా పంపెదము. వెంటనే వ్రాయండి.

JIWANKALYAN ASHRAM-8
P. O. KATRI SARAI (GAYA)

## నెరసిన జుట్టు

రంగువల్ల కాదు. మా 'కేశరంజని' ఆయుర్వేదిక్ హెయిర్ ఆయిల్ నెరసిన జుట్టుకు మామూలు నల్లరంగు నిస్తుంది. పైగా అది మెదడుకు, కళ్ళకు మంచి టానిక్కు-. ధర రు. 12/- సంతృప్తి శాశ్వత ఫలితానికి 3 వియల్స్ రు. 27/-

SHYAM AYURVED BHAVAN (S.5)
P.o Katri Sarai (Gaya)

ద్వితీయ సంవత్సరములో ఆనందోత్సాహములతో అడుగిడుతున్న

## విమల్ షోరూం ఆరాధన

VIMAL
A RELIANCE PRODUCT

కొత్తగూడెం ప్రాంతీయ పట్టణ ప్రజలకు అభివందనములు.

### జూన 78 బహుమతులు పొందినవారు

1) పి. వై. పద్మావతి, నంద్యాల. 2) రథోడ్ రామ్‌జీబాయ్ లాధుబాయ్, భవ్‌నగర్.
బహుమతులు : వాచ్, కెమెరా, టేపురికార్డర్, రికార్డుప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ (మా అభీష్టంపై ఏదో ఒక బహుమతి) కన్సొలేషన్ లేక మూడవ బహుమతి : అమెరికన్ జార్జెట్ లేక ఆర్ట్ సిల్క్- చీర ధర రు. 60/- ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది మరియు చట్టబద్ధమైనది మరియు అది ఈ పోటీకి స్పష్టమైన షరతు అయి వున్నది.

| | | | |
|---|---|---|---|
| 18 | 23 | 16 | 21 |
| 27 | 12 | 25 | 14 |
| 20 | 19 | 22 | 17 |
| 13 | 24 | 15 | 26 |

నిబంధనలు : తెల్లకాగితముపై గడులను నమూనాలో వున్నవిధంగా తయారుచేసి 13 నుండి 28 వరకుగల అంకెలను ఒకేసారి మాత్రమే వాడి ఎటు కూడినా మొత్తం 82 వచ్చునట్లు వేయాలి. 2. బహుమతి గెలిచినవారికి పోస్టేజి, ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. 3 ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. సహాయమునకు 78 4. మా కార్యాలయమునకు మొదటగా చేరిన ఎంట్రీకు ప్రత్యేక బహుమతి ఇవ్వబడును. 5. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపాలి. వివాదములు అలీఘర్ జ్యూరిస్ డిక్షన్‌లో మాత్రమే పరిష్కరింపబడును.

ఆఖరి పోస్టింగ్ తేది : 24-8-78

ARVIND TEXTILES (AJSV-82) P.B No. 88, Aligarh-202001.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవపర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి : 26, నార్త్‌బోగ్ రోడ్, మద్రాసు-17

దేవి మిల్సు REGD.
వాదండి ముఖ్యంగా అలిశ్యమైనవి.
క్రమముగాకాక పోయిన బాధతో కూడినవి.
శేక ఆగిపోయినటుప్పుడు
SEALED PACKING 12 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
Mfrs.: SEENU & CO., MADRAS-21

ఉచితము ఉచితము ఉచితము

తెల్ల మచ్చలు

మా వైద్యము ద్వారా తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. మా వైద్యము ఎంత సఫలమైనదో పరీక్షచేసి చూడండి. రోగ వివరములు మాకు వ్రాసి ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా తెప్పించుకోండి.

తెల్ల వెంట్రుకలు

పొగడ్త కాదు. మా ఆయుర్వేద తైలము వాడుటవలన వెంట్రుకలు తెల్లబడుట ఆగిపోయి సమూలంగా నల్లగా మార్చును. ఈ తైలము మెదడు మరియు కండ్ల బలహీనతలకు లాభదాయకమైనది. వేలమంది ప్రజలు దీనిని వాడి. లాభము పొంది యున్నారు. ఒక సీసా వెల రు. 10/- 3 సీసాల వెల రు. 28/-పోస్టేజి అదనం.

MRITYUNJAY SUDHA
OWSHADHALAYA,
(A.J) (P.o) Katrisarai (Gaya)

తనకి మామ లేడు. అత్త తనని చూసి సప్పుడల్లా అన్నం వండిన గంజిలా పొగలు చిమ్ముతూ వుండేది. కోపంవస్తే అదే గంజితీసి కొట్టినట్లు చెడ తిట్టేది.

తను ఎంతపని చేసినా తృప్తి పళ్ళేదు వాళ్ళు.

రాత్రిపూట మొగుడెంత ఇదిగ మాట్లాడినా తృప్తి పళ్ళేదు తను. ఓనాడు తన మొగుడు మల్లడు తాగొచ్చి తనని చితగ్గొట్టాడు ఏ కారణమూ లేకుండా. అయినా కిక్కురు మన్లేదు చిల్కి.

కాపురానికి వెళ్ళి నెల తిరక్కముందే తను "గర్భవతని" నెలదాటిందనీ కూడా తెల్సి పోయింది వాళ్ళకి.

మల్లడికి కోపం పెరిగిపోయింది. తాగొచ్చాడు. కళ్ళు చింతనిప్పుల్లా మండుతున్నాయ్.

"చిల్కి" అని అరిచాడు. పిడుగుపడ్తున్నట్లే, కొంపకూలి పోతున్నట్లే అనిపించింది తనకి. తను బయటికొచ్చింది. భయపడ్తూ నిల్చుంది.

"ఎవర్తోని కడుపు జేయించుకున్నావ్?" గొంతు భయంకరంగా వుంది. తన పెదవులు గిజగిజా వొణికాయి. కానీ—శబ్దం రాలేదు.

మూలనున్న వెలితె కట్టె తీసుకున్నాడు.

"చెప్పు" నోరు ఖంగ్ మంటోంది. నోరుతో పాటే కట్టె కూడా "ధన్"మంది వీపుమీద.

తనకి ఏడుపు తప్ప ఏదీ అందలేదు.

"దొంగ లంజే.. చెప్పు ఎవడువాడూ!" అంటూ కట్టెతో కొడ్తున్నాడు. ఒక్కదెబ్బ ఒంటిమీద పడితే నాలుగు కేకలు వేస్తూ ఏడవటం తప్ప, తనేం చేయగలదు?

తన ఒళ్ళు పుండయ్యేలా కొట్టి ఆ మిద్దెలోంచి వెళ్ళగొట్టేడు.

"తర్వాత - అంజిరెడ్డికి ఓ గొప్పింటి పిల్లతో, లక్ష కట్నంతో ఘనంగా పెళ్ళయింది. వినోద నల్లగా లేకపోయినా సున్నపురాయిలా, వికృతంగా వుంటుంది. కంటిలో మెల్లకూడా వుంది. "చిల్కి" సెమాస్‌రాయిలాగా నున్నగా, అందంగా వుంది. ఏ వంకాలేదు. గుణముంది....

పెద్ద పటేలు యెంకట్రెడ్డి కొడుక్కిపెళ్ళి చెయ్యగానే రామికి కూడా పట్టుదల పెరిగింది. కాలుకు బట్ట కట్టకుండా ఊరూరా తిరిగింది. నెల్రోజులు తేడాతో "రామి" చిల్కికి పెళ్ళి చేసింది.

కానీ - రామి కోరుకున్న విధంగా చిల్కి బతుకు సాగలేదు.

అత్తగారింటికి వెళ్ళిన చిల్కి నెల తిరక్కముందే అప్పగారిల్లు చేరింది.

ఏం జరిగిందో వాళ్ళ మధ్య....?

పెళ్ళాన్ని వదిలేస్తానని పంతం పట్టాడు మొగుడు.

పంచాయతి పెట్టించాడు.

తప్పాకి కూర్చున్నారు పెద్దమనుషులు. వాదాలు జరిగాయి. మల్లడు చిల్కిమీద, రామిమీద బూతులే- కానీ, నిప్పుల్లా కక్కాడు.

పెద్దమనుషులు కల్లు తాగొచ్చారు. గుసగుస పెట్టుకున్నారు దూరంగా. వెళ్ళ వెంటనే చిల్కికీ, మల్లడికీ "విడుపు కాయితం" రాసేశాడు పెద్ద పటేల్, యెంకట్రెడ్డి.

"ఆ తర్వాత ఆ బెంగతోనే రామి చనిపోయింది" అని ఆగిపోయి పెన్‌తో కొంట్ చేయటంలో మునిగిపోయాడు గోపాల్రావ్.

పరుశయ్య నోట్లో ఏదో అనుకుంటూ కమ్మలు వేయసాగేడు.

సూర్యుడు చల్లబడేవేళ.

చిల్కి నొప్పి చల్లబడింది.

"చిల్కికి మగపిల్లగాడే పుట్టాడు." ఈ వార్త అంజిరెడ్డి చెవుల్లో తరతరాల చెట్టు పడిపోయినంత భయంకరంగా పడిపోయింది.

అంజిరెడ్డి ఒళ్ళు చూసుకున్నాడు.

కాక తీసిన సలసలా కాలిపోతోంది.

లేవబోయాడు. జ్వరం కూర్చోబెట్టింది.

"ఎలా? ఇప్పుడు....ఈ....ప్పుడు .... ఎలా?....ఎలా?

విషయం చెప్పి పెద్దపాలేరు రంగడ్ని కత్తితో పంపితే.... వాడు-నమ్మకస్తుడే.... కాని....కాని.... వాడినోరు తాళంలా నమ్మకమైందికాదే....అందరి నోళ్ళు తీసే తాళం చెవిలాంటిది—"

అందుకే—వాడ్ని పంపడానికి అంజిరెడ్డికి మనసొప్పలేదు.

"ఎలా? ఇప్పుడు—" ప్రశ్న చెయ్యంలా నిలచింది. "ఎలా?" ఆవేశం తెచ్చుకున్నాడు. మంచినీళ్ళు తెప్పించుకుని తాగాడు. కాగుతున్న హృదయానికి చల్లార్చడానికా? కాదు — కొంత ఆసరా కోసం! జ్వరంలో మెల్లగా అడుగులేస్తూ బలిమి పరుగుతీశాడు చిల్కి ఇంటివైపు.

చిల్కి భయపడ్తోనే వుంది.

'పటేలొచ్చి ఏమంటడో'నని వణికిపోతూనే పచ్చి బాలింత మూల్గుతోంది.

రెడ్డి చిల్కి ఇంట్లో అడుగుపెట్టోనే-

"చిల్కి" అన్నాడు. జ్వరంతో మాడుకుపోయి గంభీరాన్ని తెచ్చుకుంటున్నట్టుంది గొంతు! చిల్కి నవ్వింది

బాధలో సంతోషాన్ని వెదుక్కొన్నట్టు. అంజిరెడ్డి కళ్ళు చిల్కి నెల తప్పిన్నుంచే ఎఱ్ఱబడి వున్నాయి. ఈ రోజింతా.... పసిపాపను చూశాడు. ముద్దుగా తనలాగే మెరిసిపోతున్నట్టున్నాడు. ఆ పాపమీద కొంచెం కొంచెం ప్రేమ అంతరాంతరాళాల్లోంచి కదిలినట్లయింది.

గుండెమీద చెయి వేసుకున్నాడు.

మెల్లిగా పాప దగ్గరికి వెళ్ళాడు. పసికందు కళ్ళు తెరవలేక అమాయకంగా వుంది.

రెడ్డి చేయి పాపమీదికి పాకింది.

పాప కీచుమని భయంకరంగా ఏడుపు సాగించాడు.

చిల్కికి పాప గొంతు పట్టుకున్న పటేలు చేయి కన్పించింది.

"పటేలా, బాంచన్ ఆ పసికందుని జంపితె మీకే మొత్తది. వొద్దు. కాల్మొక్త వొద్దు..!" అని బాలింతలా బతిమాలింది చిల్కి.

రెడ్డి చేయి అక్కడ్నుంచి కదల్లేదు.

"నీ బిడ్డ.. నా బిడ్డ కాదా.. ఛ.. నేనెందుకు జంపుతనే...." చిన్నగా ఇకిలించాడు.

చిల్కి కాళ్ళ మీద పడింది. కడుపు రేపిత్తో కన్నీళ్ళు కార్చింది. మాతృహృదయం పక్షిపిల్లలా కొట్టుకుంటోంది. ఆ కన్నీళ్ళు - ఆ బతిమాల్పులు పటేలు మీద పారలేదు. పాప అమాయకంగా ఏడుస్తుంటే ఎందుకో....వాడిమీద పటేల్‌కి తీర్చుకోలేనంత కసి ముంచుకొచ్చింది.

రెండు చేతుల్తో గొంతు అదిమిపట్టేడు పటేల్.

చిల్కి కన్నకడుపు చెలరేగింది.

"పోలిగాన్ని....పసివాన్ని రచ్చించుకోవాలె....బిడ్డని .... రచ్చించుకోవాలె.... ఎట్లన్నాసరే...." చిల్కికి తెలియని అంతరాత్మ తల్లడిల్లిపోయింది.

చిల్కి బాలింతా——?

బాలింతే!

చిల్కిలో నాగుపాము పడగ విప్పినట్లు!....

చిల్కిలో ఆడపులి అదృశ్యంగా!

అంతే ——

దూలం మీదున్న కొడవలి అందుకుంది.

పటేల్‌మీద పడింది.

రక్తం....రక్తం....రక్తం....

పటేల్ నాసల్లోంచి రక్తం కారిపోతోంది.

అసలే నెల్రోజుల్నుంచి జ్వరం. ఒంట్లో ఏమీ సత్తువ లేదు. నీళ్ళలా ఉన్నాడు మనిషి. దెబ్బపడి వణుకుతున్న నీళ్ళలా అంజిరెడ్డి చేతులు !

జ్వరం మరింత ముదిరింది.

చిల్కి చేయి పట్టుకోబోయాడు ఆపటానికి-

కాని- చిల్కిలో పులి మనసు ఆగలేదు.

రెడ్డి తలమీద, బొచ్చెమీద గాట్లు పడి రక్తం చిమ్ముతోంది!

రెడ్డి చిల్కి మీదికి ఎదురుపడ్డానికి ఎంతో ప్రయత్నించాడు.

జ్వరం ఒళ్ళు కార్తోన్న రక్తం భయం పెరిగిపోయింది.

అక్కడుంటే చావు తప్పదనుకుని నీరుకారిపోయాడు అంజిరెడ్డి.

చిల్కి ఘోరం జరుగుతుందేమోనని భయమైంది. నేలమీద రక్తం మరకల్ని చూసింది.

మిద్దె తలుపులుతీసి "నడువ్ బయటికి" అంది.

అప్పుడు కొడవలి వల్లబడింది కాస్తా.

పటేలు మెదడు మొద్దుబారింది. ఒళ్ళు చల్లారిందో, వేడెక్కిందో అర్థంగాని స్థితి తనది!

"దీని సంగతి .... జెరాగి ...." అనుకుంటూ మెల్లగా కుంటుతూ పసుగుకాని నడక సాగించేడు అంజిరెడ్డి.

చిల్కి గుండెలో రోకళ్ళు దంచుకుంటున్న చప్పుళ్ళు....

పావుగంట పరిగెత్తి కాలంలో కలిసిపోయింది.

పటేల్ మనుషులు మస్కూరోళ్ళు చిల్కి మిద్దెముందు నిలబడి తలుపులు బాదుతున్నారు.

ఎంతకీ తలుపులు తెరుచుకోలేదు.

తలుపులు కొడ్తున్న చప్పుళ్ళకి ఏం జరిగిందోనని ఆవాడ జనమంతా పోగయ్యారు.

ఆ మిద్దె ముందు - పెద్ద గుంపు!

హడావుడి.. కేకలు.. తలుపుల మీద "దబదబ".... తిట్లు.. తలుపులు తెరచుకోలేదు. తలుపులు. తలుపులు విరగ్గొట్టబడ్డాయి.

ఇంట్లోకి అందరూ దూసుకుపోతున్నారు- దుమారంలోని చెత్తలా- ఇల్లంతా గాలించారు - చిల్కి ఎవరికీ కన్పించలేదు.

అక్కడ రక్తం మరకలు తప్ప ఏ ఆనవాళ్లూ లేవు.

ఇంటి వెనక తలుపులు తెరచుకుని గాలికి అటూ, ఇటూ కొట్టుకుంటున్నాయి.

పటేలు బత్కేటట్టు లేడు....పటేల్ప్రాని.... రమ్మన్నది పాండ్రి. పాండ్రి...."అరుస్తూ పటేల్ పాలేరు రాజిగాడు పరిగెత్తుకొస్తున్నవాడల్లా వెనక్కి తిరిగొచ్చేశాడు.

పటేలుముందు చేతులు కట్టేసినట్టు నిలబడ్డారు మస్కూరోళ్ళు——

చేతుల్లో "బరిసె" కట్టెలు తలలు దించేసుకున్నాయి.

మూల్గుతూ మూల్గుతూ కళ్ళు తిప్పి చూశాడు రెడ్డి.

మస్కూరోళ్ళు కళ్ళు దుమ్ముకొట్టినట్లు నలుసుకుంటూ పటేల్‌తో చెప్పుకున్నారు.

"బత్కిపోయింది ముండ...." అని.

అంజిరెడ్డి పంచేంద్రియాలు స్పృహ తప్పినట్టున్నాయి.


**భాను ట్రేడర్స్,** పోటీ నెం. 6

బ్రహ్మరాంబపురం, క్రిష్ణలంక.
విజయవాడ-520002 (ఏ.పి)

గెల్చుకోండి: రు. 45,000/-లు

1 కూపన్ రు. 1/-; 10 కూపన్లు రు. 7/-
ముగింపు : 2-9-78 ఫలితం : 11-9-78

| | | | | |
|---|---|---|---|---|
| | | | | లు |
| | | | | డు |

గడిలోని అసంపూర్తి "చిత్రాల" పేరు కరెక్టుగా వ్రాసి దుసుము క్రాస్ చేయని I.P.O. ద్వారాగాని M.O. కట్టిన రశీదుగాని తప్పక జతపర్చి లిస్టుకు పోటీ నెం. 7 కు 35 పైసల స్టాంపులు పంపండి. "మా సొల్యూషన్"కు సరిపోలని ప్రతీమాట ఒక తప్పుగా లెక్కించబడును. మేనేజ్‌మెంటువారిదే తుది నిర్ణయం. పోటీ నెం. 5 ఫలితం : ప్రాణస్నేహితుడు.



*(లైసెన్సు అవసరం లేదు)*

దృఢమైన మెటల్‌తో తయారు చేయబడి పెద్ద శబ్దం మరియు మిరుమిట్లుగొలిపే మంటతో మిమ్ములను క్రూరమృగములు మరియు దారిదుండి రక్షింపుతుంది.




ఫోల్డింగ్ ఏభై గుళ్ళ హెవీ డ్యూటీ ఆటోమాటిక్ మేజర్ 50 ధర రు. 59-50 పోస్టేజి మరియు ఇన్సూరెన్సు ఛార్జీలు రు. 8-50. 200 గుళ్ళు & లెదర్ కేస్ ఉచితం. అదనపు 100 గుళ్ళకు రు. 5-00 అదనం. రు. 5-00 అడ్వాన్సుతో మీ ఆర్డరు పంపండి.

SHOOTWELL INDIA (M-AJWV)
(Railway Road, Aligarh)